

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఖమ్మం కలెక్టర్ గౌతమ్, సీపీ సునీల్‌దత్



జెండావందనం చేస్తున్న ఖమ్మం కలెక్టర్, సీపీ

- పాలనలో జవాబుదారీ తనం తీసుకొస్తాం..
- అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడతాం..
- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..
- గణతంత్ర దినోత్సవ వేడుకలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఖమ్మం, జనవరి 26 (నమస్తేతెలంగాణ ప్రతినిధి): జిల్లాలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం సీపీ సునీల్‌దత్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు పని చేస్తామన్నారు. పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీల్లో ఇప్పటికే రెండు పథకాలను ప్రారంభించిందన్నారు. ఆరు గ్యారెంటీల లబ్ధి కోసం జిల్లావ్యాప్తంగా 4,88,316 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నింటినీ ఆన్‌లైన్ చేయిస్తున్నామన్నారు. యువత ఓటర్ల నమోదులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తామన్నారు. ఖమ్మం రూరల్ నుంచి ఖమ్మం నగర పరిధిలో ప్రవహిస్తున్న మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసీ వాల్ నిర్మిస్తామన్నారు. జిల్లాలో కొత్తగా 54 చెక్‌డ్యాంల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరయ్యాయన్నారు. పాలేరు, సత్తుపల్లిలో అందుబాటులోకి వచ్చిన నర్సింగ్ కళాశాలల్లో ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. రైతులందరీ ఖాతాల్లో 12వ విడత రైతుబంధు జమ అయిందన్నారు. కోదాడ నుంచి ఖమ్మం వరకు 31 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 19.60 కిలోమీటర్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన సుమారు రూ.46.23 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహిస్తున్నామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నామన్నారు. వేడుకలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ఎస్.జగ్జీవన్‌కుమార్, న్యాయమూర్తులు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, శిక్షణ ఐపీఎస్ మౌనిక, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల

- 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలు, విద్యార్థినులకు లబ్ధి
- ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నాం..
- సాగునీటి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేస్తాం
- గణతంత్ర దినోత్సవ వేడుకలో భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ప్రియాంక , ఎస్పీ

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 26 (నమస్తే తెలంగాణ): ప్రజాసంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలో ఎస్పీ రోహిత్‌రాజ్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1950 జనవరి 26న ఎంతో మంది త్యాగధనుల కృషితో భారత్ సర్వ తంత్ర గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని పక్కాగా అమలు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాలేజీ, స్కూల్ విద్యార్థినులకు పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సర్కార్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,37,530 మంది ఆరోగ్యశ్రీ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు 250 మంది ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధిపొందారన్నారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 3,34,227 దరఖాస్తులు తీసుకున్నామన్నారు. జిల్లాలో సాగునీటి పథకాల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. అనంతరం కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. వేడుకలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, అదనపు కలెకర్లు రాంబాబు, డీఆర్వో రవీంద్రనాథ్, డీపీవో రమాకాంత్, డీఎస్వో వెంకటేశ్వర్లు, సీఈవో విద్యాలత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన, డీఏవో అభిమన్యుడు, ఆర్‌అండ్‌బీ ఈఈ బీమ్లా, ఎస్‌ఈ రమేష్ పాల్గొన్నారు.



కొత్తగూడెం ఎడ్యుకేషన్: వేషధారణలో విద్యార్థులు



జెండావందనం చేస్తున్న ఎస్పీ రోహిత్ రాజ్

# రాజ్యాంగం చూపిన బాటలో 'సింగరేణి'

## సంస్థ సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, జనవరి 26 : భారత రాజ్యాంగం చూపిన బాటలో సింగరేణి పయనిస్తుందని సంస్థ సీఎండీ బలరాం అన్నారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో శుక్రవారం ఆయన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఒకప్పుడు పేద దేశం, వెనుకబడిన దేశమైన భారత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నదన్నారు. ప్రతి రంగంలోనూ దూసుకుపోతున్నదన్నారు. సింగరేణి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుతో సహ దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 20 పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తుందన్నారు. తద్వారా లక్షలాది మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఆ విద్యుత్ దేశాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. సంస్థ కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగాలతో పాటు నిరుద్యోగులైన కార్మికుల పిల్లలకు అనేక రకాలుగా ఉపాధి శిక్షణ ఇస్తున్నామన్నారు. సంస్థ గడించిన ఆదాయంలో కార్మికులకు బోనస్ ఇస్తున్నామన్నారు. సంస్థ పరిధిలో వచ్చే ఏడాది మరో నాలుగు కొత్త గనులను ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఉత్తమ సింగరేణీయన్లను సీఎండీ సన్మానించారు. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

జెండా వందనం చేస్తున్న సింగరేణి సీఎండీ బలరాం





ఖమ్మంలో విద్యార్థుల ప్రదర్శన



ఖమ్మంలో విద్యార్థుల నృత్యం



ఖమ్మం: పల్లెవాసుల వేషధారణలో బుడతల ప్రదర్శన



కొత్తగూడెం సింగరేణి: దేశభక్తి గీతానికి విద్యార్థుల డ్యాన్స్



కొత్తగూడెం ప్రకాశం మైదానంలో..



కొత్తగూడెంలో విద్యార్థుల ప్రదర్శన



ఖమ్మం: పద్మశ్రీ వనజీవిని పలుకరిస్తున్న కలెక్టర్ గౌతమ్



ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలతో కలెక్టర్ ప్రియాంక



మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

# గిరిజనుల అభ్యున్నతికి ప్రణాళికలు

## భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, జనవరి 26: ఏజెన్సీలో గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఆయన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలో 60 ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలు, 34 పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, 233 ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయని, వాటి పరిధిలో 31,960 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వారికి అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం ద్వారా విదేశీల్లో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు విద్యాసంవత్సరంలో రూ.17.61 కోట్ల సాయం అందిస్తామన్నారు. పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఇటీవల కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహించామన్నారు. పోటీల్లో భద్రాచలం జోన్ రెండో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిందని కొనియాడారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఖమ్మం, ఇల్లెందు యూత్ ట్రైనింగ్ సెంటర్లలో 75మంది గిరిజన నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చామన్నారు. భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉద్యోగ మేళా నిర్వహించి 123 మంది యువతకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ కంపెనీలల్లో ఉపాధి కల్పించామన్నారు. సర్కార్ విడుదల చేసిన రూ.5 కోట్లతో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, జీపీ స్కూల్స్, అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కొండరెడ్ల ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరిచేందుకు ఎనిమిది హ్యాబిటేషన్లలో హెల్త్ స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడ వారికి వైద్యపరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యసాయం అవసరమైన వారికి ప్రధాన ఆసుపత్రులకు సిఫార్సు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ట్రైబల్ వెల్ఫేర్‌శాఖ డీడీ మణెమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, మొబైల్ కోర్ట్ జడ్జి బీ శివాజీ, జీసీసీ మేనేజర్ విజయ్‌కుమార్, గురుకులాల ఆర్సీవో వెంకటేశ్వరరాజు, ఏవో భీం, అగ్రికల్చర్ ఏడీ ఉదయభాస్కర్, పీహెచ్‌వో అశోక్, జేడీఎం హరికృష్ణ, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎన్‌సీసీ అధికారి బీ నాగులు, చలపతి, బీ తారాచంద్ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఐడీడీఏ పీవో ప్రతీక్ జైన్



ఖమ్మంలో విద్యార్థుల నృత్యం..



కొత్తగూడెం: వేడుకను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రియాంక



ఖమ్మం నగరంలో జెండా వందనం..



మామిళ్లగూడెం: జెండా వందనంలో సీపీ సునీల్ దత్





ఖమ్మం: జెండాను ఆవిష్కరిస్తున్న కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి



కొత్తగూడెం: స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల



ఖమ్మం: శకట ప్రదర్శనలో డీఎంహెచ్‌వో మాలతి, వైద్యులు



ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్




ఖమ్మం: ప్రభుత్వ పథకాల శకటంపై విద్యార్థుల ప్రదర్శన



ఖమ్మం: ఆకట్టుకున్న వైద్యారోగ్యశాఖ శకటం




ఖమ్మం: బాలికల సంరక్షణపై శకట ప్రదర్శన

# డీసీఎంఎస్ చైర్మన్‌గా కొత్వాల శ్రీనివాస్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 26: డీసీఎంస్ చైర్మన్‌గా కొత్వాల శ్రీనివాస్‌ను నియమిస్తూ జిల్లా సహకార శాఖ అధికారి(డీసీవో) విజయకుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకూ చైర్మన్‌గా రాయల వెంకటశేషగిరారావు ఉన్నారు. సొసైటీ డైరెక్టర్‌గా ఆయనపై అనర్హత వేటు పడడంతో చైర్మన్ పదవిని కోల్పోయినట్టయింది. దీంతో, వైస్ చైర్మన్‌గా ఉన్న పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్‌ను చైర్మన్‌గా డీసీవో నియమించారు.



# నియోజకవర్గంలో ప్రజాసమస్యలను పరిష్కరిస్తాం..

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

### భద్రాచలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

భద్రాచలం, జనవరి 26: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. తొలుత కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఏ సమస్య ఉన్నా తన దగ్గరకు వచ్చినట్లయితే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో నియోజకవర్గంలో అనేక సమస్యలు అప్పటి సీఎం కేసీఆర్ చొరవతో పరిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు అరికెల్ల తిరుపతిరావు, రావులపల్లి రాంప్రసాద్, బొలిశెట్టి రంగారావు, తాళ్లపల్లి రమేశ్ గౌడ్, రత్నం రమాకాంత్, నర్రా రాము, గాదె మాధవరెడ్డి, ఎస్‌కే అజీమ్, ఎండీ నవాబ్, మానె రామకృష్ణ, ఆలీం ఖాన్, దుద్దుకూరి సాయిబాబా, చింతాడి రామకృష్ణ, గంపా రాంబాబు, ఆకోజు సునీల్, పల్లంటి దేశప్ప, చింతాడి చిట్టిబాబు, గంగా భారతి, సీతామాలక్ష్మి పాల్గొన్నారు.

